

# సిందుబాలాలు

ద్వివేదుల విశాలాక్షి

మూడో తరగతి పెట్టెలు ఎప్పుడూ దొమ్మిగానే ఉంటాయి. అది పెళ్ళిళ్ళ కాలం అవడంతో ఆ రోజు మరీ రద్దీగా ఉంది. అందునా ఫస్ట్ క్లాసులో ప్రయాణిస్తున్న మిత్రుల్ని పలకరించి అప్పుడే తిరిగి రావడంతో మరీ ఇరుగ్గా, ఈ దేశంలో మధ్యతరగతి వాడి జీవితంలా, ఊపిరి తీసుకోడానికి కూడా సందు లేనంత ఇరకాటంగా కనిపించింది.

కర్ర బెంచీలపై ఒకరి ఒడిలో ఇంకొకరు ఉన్నంతగా ఇరుక్కుపోయి కూర్చున్నారు కొందరు. గుమ్మం ముందు దడి కట్టినట్లు నిలబడి ఉండిపోయేరు మరి కొందరు. తమ పెట్టెలు, మూటలే ఆసనాలుగా చేసుకొని నేలని అతికిల బడ్డారు ఇంకొందరు.

దారిలో అడ్డదిడ్డంగా పడేసిన్న సామాన్లని, మనుష్యుల్ని తప్పించుకొంటూ కాయాన్ని చేరవెయ్యడానికి ఎక్కడైనా కాస్తంత జాగా దొరుకుతుందేమోనని వెతుకులాడుతుంటే, ఎదురుగా ఉన్న బెంచీ మీద కూర్చున్న ప్రయాణీకుల్లో ఒక ముఖం కనిపించింది. ఆ మనిషిని ఎక్కడో చూసినట్లు అనిపించింది. కాని ఎక్కడ చూసేనో, ఎవరై ఉంటారో - ఎంత తన్నుకు చచ్చినా గుర్తు రాలేదు.

బహుశ అతడికి కూడా నాలాగే అనిపించిందేమో; అదే పనిగా నా వంక చూడ్డం మొదలు పెట్టేడు. సర్లే. ఎవరో ఎప్పుడో పరిచయం అయిన వాడే అయి ఉంటాడు, లేకపోతే ఇద్దరికీ అలాగే ఎందుకు కనిపిస్తుందని తలచి, ఆ సమయానికి పలకరింపుగా పనికి వచ్చే ఓ చిన్న చిరునవ్వు బాణం వదిలి పెట్టేను. నా నవ్వుకు జవాబుగా అతడు కూడా ఓ దరహాస చంద్రిక సూటిగా గురి చూసి నాపై విసిరేడు. అంతకీ ఊరుకోక "రండి..రండి. ఇక్కడ చోటుంది" అంటూ తనకి అటు పక్కన ఉన్నవారిని మోచేతి ముణుకుతో ఓ పోటు పొడిచి, కాస్త అటు జరిగి చోటు చేసేడు.

ఏ సమయంలో నైనా రేనా చిరునవ్వుకు అంత విలువ ఉంటుందని నేను కలలో కైనా ఊహించి ఉండను. రాత్రిపూట ప్రయాణం - అది కొద్దిసేపేకాని, ఎక్కువసేపేకాని కాళ్ళమీద నిలబడి ఉండి పోడం అంటే మాటలతో పనికాదు. ఇంక మొగమాటాలకి, హీరో పోజులకి తావు లేదని తెలుసు గాని బుద్ధిమంతుడిలా వెళ్ళి ఆ పెద్ద మనిషి చూపిన చోటులో కూర్చున్నాను.

"ఎక్కడికి వెళ్తున్నారు?" సంభాషణ మొదలు పెట్టేడు అతడు.

చెప్పేను.

"ఏం చేస్తున్నారు?" ఇంకో ప్రశ్న.

దీనికి కూడా జవాబు చెప్పేను.

"ఎంత ముట్తుంది?" మూడో ప్రశ్న.

ఇది అనవసరమైన ప్రశ్నగా అనిపించింది. నాకెంత ముడితే తనకేం? తక్కువయితే ఇస్తాడా? ఎక్కువైతే పుచ్చుకొంటాడా? ఈ రెండో కాన్పుతో మా ఆవిడో, లేకనేనో ఆపరేషన్ చేయించుకోకపోతే కన్నబిడ్డలకి కడుపునిండా తిండిపెట్టడానికయినా చాలనంత అని చెప్పాలనుకొన్నాను. కాని అవసరానికి చోటిచ్చి ఆదుకొన్న ఆప్తుడాయెను. అలా పుల్లవిరిచి పొయ్యిలో పెట్టినట్లు దురుసుగా జవాబు చెప్తే బాగుండదని సంకోచించేను.

"నాలుగొందలు" అన్నాను నమ్రతగా.

"పై రాబడుంటుందా?" ఈ ప్రశ్న పరంపర ఇంక ఆగేలా లేదనిపించింది. ఉందన్నట్లు తల ఆడించేను.

ఓస్ నీపస ఇంతేనా? అన్నట్లు పెదవి విరుస్తూ అదోలా నవ్వేడు అతడు. ఆ వెనుక తన ఊరు, పేరు, చేస్తున్న ఉద్యోగం, పై రాబళ్ళు ఆస్తిపాస్తులు, ఆడ

పిల్లలు అంతా నేను ఒక్కపోయినా వివరంగా చెప్పి "ఇద్దరు ఆడపిల్లలు ఈడేరి ఉన్నారు. వాళ్ళ సంబంధాలు చూడ్డానికి బైలుదేరేను" అన్నాడు.

ఆ ఆలోచన బరువు దింపుకోడానికా అన్నట్లు ఒకసారి గట్టిగా నిట్టూర్పు విడిచి, "పెళ్ళయిందా?" అంటు ఇంకో ప్రశ్న వేసేడు. ఇంకా అయి ఉండదులే! ఈ కాలంలో ఇంతచిన్న వయసులో ఉన్న మగపిల్లలు పెళ్ళిళ్ళెక్కడ చేసుకొంటున్నారు అన్నట్టు చూస్తూ.

నా వయసు పాతిక దాటినా ఇంకా రెండు పదులు దాటనట్లు నా ముఖం లేతగా ఉంటుంది, కాలేజీలో చదువుకొనేటప్పుడూ ఆ వెనుక ఉద్యోగాన్వేషణలో ఇంటర్వ్యూలకి వెళ్ళేటప్పుడూ ఈముఖం అడుగడుగునా నన్ను ఇరకాటంలో పెట్టింది. ఇప్పుడూ అంతే. పాపం ఈపెద్దమనిషి బుర్రలో లేనిపోని ఆలోచనలు పెట్టి ఆశలు రేకెత్తించి ఉంటుంది. "అందుకే ఒకొడుకు కూడా. మా ఆవిడని రెండో పురిటికి పుట్టింటికంపి ఇలా వస్తున్నాను" అన్నాను.

ఆ పెద్దమనిషి ముఖంలో అంతకు పూర్వం కన్పించిన ఉత్సాహం, ఆప్యాయతా ఒక్కసారిగా ఎవరో తడిగుడ్డపెట్టి తుడిచేసినట్లు మాయమైపోయాయి. ఉన్నపాళంగా ముఖం అటు తిప్పుకొని, 'కాస్త సర్దుకు కూర్చోండి' అన్నాడు విసుగుదలతో.

ఉన్నమాట చెప్పి ఆ విధంగా అతడికి ఆశాభంగం కలిగించినందుకు మనసులో బాధపడినా అతడితో ఆ సంభాషణ ముగిసినందుకు సంతోషించేను. ఆ చీదరలోంచి అలా బయటపడి పెట్టెలో కాలుపెట్టేక మొట్టమొదట సారిగా ఇటు అటు కూర్చున్న తోటిప్రయాణీకుల వంక పరీక్షగా చూసేను.

అప్పటికి అర్ధరాత్రి మీరుతోంది, ప్రయాణికులందర్నీ తరతమ భేదం లేకుండా, నిద్రదేవత ఆప్యాయంగా అడ్డాల్లోకి తీసుకొంటోంది. కొందరు ముందుకు తలవాల్చి కునుకుతున్నారు మరికొందరు వెనక్కి తలవంచి బెంచీపట్టెని ఆసరా చేసుకొని కళ్ళు మూసుకొన్నారు. ఇంకొందరు నిద్రపోకుండా నిటారుగా కూర్చోవాలన్న ప్రయత్నంలో విఫలులై పక్కల ఉండే ప్రయాణికులపై ఒరిగిపడ్తున్నారు.

ఆ పెట్టెలో మూలగాఉన్న కొద్దిపాటి కాళీస్థలంలో ఆడామగా పదిమందికి పైగా కాళ్ళదగ్గర మూటలు పెట్టుకొని కూర్చున్నారు. ఒకరి నొకరు ఆనుకొని అలాగే నిద్రలో జోగుతున్నారు. పోగుపోసిన రాక్షసి బొగ్గుల కుప్పలా ఉన్నారు వాళ్లు. ఆ బొగ్గులు నింపే గోనె సంచుల్లా ఉన్నాయి వాళ్ల బట్టలు. అడవిరక్కసి అభిమాన బిడ్డల్లా ఉన్నారు వాళ్ళు. దారిద్ర్యానికి ప్రతీకల్లా ఉన్నాయి వారి రూపులు.

ఏ పాటి అలికిడైనా తుళ్లిపడి కళ్ళు తెరచి చూస్తున్నారు. ఎక్కడ రైలు ఆగినా ఆ క్షణాన దిగి పోవలసిఉన్నట్లు మూటాముల్లె చేతుల్లోకి తీసుకొని కూర్చుంటున్నారు. వాళ్ల నీడల్ని చూసి వారే భయపడిపోతున్నారు. ఎదుటివాడి నీడచూసి ఇంకా హడలిపోతున్నారు.

అందరిలాగే వారూ రైలులో ప్రయాణించడానికి టిక్కెట్లుకొనే ఉంటారు. కాని మిగిలిన అందరిలా తోపులాడి బెంచీల మీద చోటు పొందడానికి ఏ పాటి ప్రయత్నం చెయ్యలేదు. బ్రతుకు భయం వారిని నిర్వీర్యుల్నిచేసింది. ఆకలి రక్కసి వారి ఒంట్లో రక్తమాంసాలని హరించింది. లోపల ఎముకలు పైన వాటిపై కప్పిన చర్మం. లోపల ఎక్కడో అతి మెల్లగా కొట్టుకొంటున్న ప్రాణం, ఇవి వారి అస్తిత్వానికి చిహ్నాలు, పుల్లల్లా కాళ్ళు చేతులూ, వెన్నుగంటుకుపోతున్న కడుపులు, కళ్ళలో నిలిచిన ప్రాణాలు ఇవి వారి రూపురేఖల వివరాలు.

ఆ గుంపులో ఒక అమ్మాయి ఉంది. అమ్మాయి అంటే మరీ చిన్నపిల్లకాదు. పదహారేళ్లకి పైగా ఉండొచ్చు ఆ పిల్ల వయసు. ఆమె ఒడిలో వానపాములా సన్నగా సాగిపోతూన్న ఓ చంటిపిల్ల. పాలులేని తల్లి రొమ్ముల్ని తెగపీకి ఆకలి తీరక ఉండుండి ఏడుస్తోంది. పిల్లని అటు నుండి ఇటు తిప్పి వేసుకొంటున్నపుడు కనిపించింది. ఆమె మళ్లా గర్భంతో ఉంది. ఊచల్లా ఉన్నకాళ్ళూ చేతులూమధ్య బానలా పెద్దపొట్ట పైకి పొడుచుకొని ఉంది.

గవర్నమెంటువారు ప్రచారం చేస్తున్న ఫామిలీ ప్లానింగులు పరిమితకుటుంబాలు అన్న ఉద్బోధలు ఎవరికి ఉపయోగపడాలో ఎవరి దగ్గరికి చేరాలో వారికి ఏపాటీ పట్టకుండా పోతున్నాయి

అలా వారిని చూస్తూంటే రామచంద్రం అన్నమాటలు గుర్తుకొచ్చేయి. "విద్యాధికులు, మేధావులు ఆస్తులు అంతస్థులు ఉన్నవారు నేటి జీవితవిధానాలకి అనుగుణంగా వారి వారి కుటుంబాల్ని గవర్నమెంటు వారి ప్రబోధాలతో పని లేకుండానే పరిమితం చేసుకొంటున్నారు. వారి జనాభా నానాటికీ తరుగుతూనేఉంది. పొట్ట చీలుస్తే అక్షరం ముక్కలేని అజ్ఞానులు తిన తిండి కట్టబట్టలేని దరిద్రులూ ఆ తరుగుదలని తమ ఉత్పత్తితో నింపి వేస్తున్నారు. ఇది ఇలాగే సాగుతూపోయిందంటే మన పిల్లలకి ఓటుహక్కు వచ్చేసరికి మనం మైనారిటీ వర్గంగా మారిపోతాము. మెజారిటీ వర్గమైన మంది చేతుల్లో మేధావులు కేవలం పనిముట్లుగా మారిపోవలసివస్తూంది అనేవాడు.

మాధవుడికి ఇటువంటి మాటలు నచ్చేవి కావు. "నీది బూర్జువావాదం" అనేవాడు. "అలా జరక్కుండా ఉండాలంటే వాళ్ళని ఎల్లకాలం నీ కాళ్లకింద చెప్పుల్లా తొక్కిపెట్టి ఉంచడంకాదు. నీ మేధాసంపత్తితో వాళ్లపై అధికారం చెలాయిస్తూ రాజ్యం ఏలడంకాదు. వాళ్లు మూర్ఖులనీ, అజ్ఞానులనీ నువ్వు భావిస్తే, వారిని ఆ అజ్ఞానం నుండీ, మూర్ఖత్వంనుండి పైకిలాగడానికి నువ్వో మెట్టుకిందికి దిగి, వారు రెండు మెట్లు పైకి ఎక్కేలా చెయ్యి సాయం ఇయ్యి. నువ్వు పొందుతున్న సుఖసంతోషాలలో కనీస భాగమైనా వారికి అందేలా చెయ్యి. నీ కెంత రక్షణ, సన్మానం

మిమ్మల్ని కొన్ని పేజీలపాటు నవ్విస్తూ
తనతో తీసుకొనిపోయే కార్టూన్

# "జలరాక్షసుడు"

అతి త్వరలో మీ కెదురౌతాడు

ఉంటే వారికీ అంత ంటుంది అన్న నమ్మకం వారికి కలుగజె య్య.

అలాకాక, నువ్వు మేధాశక్తితో, వర్గాధిక్యతతో నీచుట్టూ ప్రతిష్ఠమైన కోట కట్టుకొని కూర్చుని, రిని ఎల్లకాలం ఆరుబైట రక్తం గడ్డక ంచేంత చలిలో, ఒళ్లుబొబ్బలెక్కేంత ఎం లో వదలిపెట్టా లనుకొంటే, నువ్వు కట్ట న్నకోట ఎంత గట్టిదైనప్పటికీ దానిలో నీకు రక్షణ ఉండదు. వారికి బుద్ధిబలం లేకపోతే మంది బలం పెంచుకొంటారు. మందగా రూపు దాలుస్తారు. ఏదోనాటికి న్ను నీ కోటతో పాటే భూమిలో సమాధి స్తారు-ఇదినిజం. జరిగితీరుతుంది.

"నీ మంచికోసమైనా స్వార్థం కొంత తగ్గించుకొని నువ్వు వాళ్ళ బాగుచెయ్యాలి. మంచీ చెడూ వ్యత్యా ం తెలిసేలా చెయ్యాలి. తరతరాలుగా రిలో అణగారి పోయివున్న ఆత్మశక్తిని మేల్కొల్పాలి. అప్పుడే నీకు, వారికీ, దేశ ికికూడా మంచి జరుగుతుంది. అభివృద్ధి కలుగుతుంది" అనేవాడు ఆవేశంగా.

అప్పుడు వారిద్దరి మా లు వింటుంటే ఏదో వాద ప్రతివాదాల క సం అంటున్న మాటల్లా అనిపించేవి. కాని ఈనాడు ఎదుట ఉన్న ఈ మనుష ల్ని చూస్తుంటే మాధవుడు అన్నట్లు వీర బాగుపడకుండా దేశం ఎలా బాగుపడ్తుంది వీరిలో చైతన్యము కలగకుండా జాతి ఎలా ముందుకు పోతుంది? - అనిపించస ంది.

ఆలోచనలమధ్య రా ఎప్పుడు గడిచి పోయిందో తెలియనేలే ఏదో చిన్న స్టేషనులో రైలు ఆగింది. కాఫీ-టీ వంటి వేడి పానీయం ఏదైనా రు తడుపుకో డానికి దొరుకుతుందేమె నని చూడ్డానికి మనుషుల్ని తప్పించుకొంటూ గుమ్మం ముందుకి చేరేను.

నేను 'టీ' తాగి తిరిగి పెట్టెలోకి ప్రవేశించే సరికి అక్కడంతా అలజడిగా ఉంది. అం కు పూర్వం అక్కడ మూటలు పట్టు కూర్చున్న మనుషుల్లో చాలామంది అప్ డు లేరు. ఆ నిండు చూలాలైన అమ్మాయికూడా చుట్టుపక్కల కనిపించ లేదు ఆ ముఠాలో ఉండే ఒక వయసు మళ్ళిన ముసలిది, కడుపుమీంచి పైట కొం తొలగించి, తోలుతిత్తిలా ముడుచుకు పోయిన తనపొట్ట చూపిస్తూ "సూద్రా నాకొడకా! సూద్రా-దొంగయాపారం సేసి నానెంత బలిసిపోనానో. సూద్రా కల్లెట్టుకు సూ . నా ఒంటికి దిగేసుకొన్న బంగారుగొడుసుల , నాను కట్టుకొన్న చిలుకుబట్టలు. ఔన్రా, అమ్ముతున్న. బియ్యం దొంగతనంగట్టుకు పో ఆడపట్నంల అమ్ముతున్న. నీ మా నిబద్దే-కాదన్ను. కాని, దేనికమ్ముతున్న? మేడలు మిద్దెలు కట్టనాడికా? కారుల కూ ని తిరగనాడికా? నా వెంట మా ఊర్ల రారా..నాకు కట్టిన మేడలు మిద్దెలు సూ వు గాని, పెట్టెల నింపుకొన్న నోట్ల కట్ట సూద్దువు గాని——

నారీలమీద రేత్తిరికి రేత్తిరి బియ్యం సేరే నచ్చలకి నచ్చలూ గడించి, కొట్టల నింప కొనే ఓడిని పట్టుకోనాడికి నీకు దమ్ములుండవురా గొల్లిగా! మా నాటి కడు మంటోల్లపై ఇరుసుకు పడ్డానికి ఈరు గ్గా తయారవుతావు.

ఆల్లూ మీల్లూ అంతా ఒకటేరా- ఆ చంగ ఏరికి తెల్దు? ఆల్లు మీ జేబుల నింప తారు- మీల్లు సూసే సూడనట్లు ఆల్లని ఒగ్గే రు. మీ జోబులు నింపనాడికి మా కాదే దబ్బులుండే ఇలా మీసేత తన్నులు తాపులు తింటూ ఎందుకుంటామురా! అది నేకపోబట్టే కదరా మాకీ గాచారం.

"బియ్యం అమ్మితె కొట్ల పెడ్తవంటూ నువ్వు, నీ గవాలన మెంటోల్లు సెప్తున్నారు. ఇది సెయ్యకండి. అది సెయ్యకండని సెప్పడం కాదురా-ఏదిసేత్తే నాను నాపొట్టెలకి ఓ పూటైనా కడుపుకింత కూడెట్ట గలనో ఆ పని సెప్పరా-ఇనుకుంటాను. అప్పుడీ దొంగ యాపారం సేత్తే సున్నంలోకి దుమ్ము మిగలకండ సితకొట్టు-నాను కాదన్ను."

"ఈ ముసిల్ది దొంగ లంజ. దీనికీ మాటలు-యాపారం బాగా అలవాటైపోయింది."

"అవున్రా గొల్లిగాడా! నాను దొంగ నంజనే-నాను సేత్తన్నది దొంగ యాపారమే. కాదన్ను కాని, ఈ వాయసులో కూడు తిని ఎచ్చగ ఇంటల తొంగొకండ సేత్తన్న యాపారం. ఎందుకు సేత్తన్న? సేసి ఏటి బావుకొంటున్న? మాలాటి కడుపు మంటోల్ల గురించి కుర్సిల కూకునే పెద్ద పెద్ద బాబులు వొప్పుడైనా ఆలోసిత్తరా? అడగరా. నీ ఇంటికెళ్ళి మీ యమ్మనడుగు- కడుపున పుట్టిన గుంటెదవలు ఆకలని ఏడ త్తుంటే అడకూతురు సెయ్యరాని పని ఏటుంటుందో? సెయ్యలేని పని ఏటుంటుదో? అడగరా నీ యమ్మనడుగు-నీకు పిల్లలుంటే నీ పెల్లానడుగు. నీకు తెలకపోతే ఆరినడిగి తెలుసుకోరా" ముసిల్ది ఆవేశంతో అరుస్తోంది. ఆయాసంతో వగరుస్తోంది. మధ్య మధ్య తన కడుపుపై బాదుకొంటోంది. మాలాటోల్ల కడుపుకొట్టి తిన్న తిండి మీ కరగదురా. అంటూ తిట్టి పోస్తోంది.

"ఏంటిరా మీరంతా డ్యూటీ చెయ్య డానికొచ్చేరా లేక ముసిల్దాని ఉపన్యాసం

వినడానికా?'' అధికారి వంటి వ్యక్తి గదమాయించడంతో తా వారుల్లో చురుకు పుట్టింది. అంతవరకు సిలిదాని మాటలు వింటూ, ఎవరో తమ తులు కట్టేసినట్లు నిలబడి పోయిన వారం చెకచెక అటు ఇటు తిరిగి బెంచీల కిం నుంచి. పెట్టెల మధ్యనుంచి చిన్న చి న్న గుడ్డమూటలు లాగడం మొదలుపెట్టేర.

ముసిల్దాని మాట వల్ల విషయం ఏమిటో కొంతవరకు అ ర్థమైనా వివరంగా తెలుసుకోవాలన్న అభిప్రా యంతో,పక్కగా ఉన్న వ్యక్తి భుజంతట్టి ''ఏమిటిదంతా?'' అన్నాను. ''ఈళ్లంతా ంగెదవలు సార్- ఆ ముసిల్ది వాళ్ళకి నీడర్ ంటిది. బియ్యం తెచ్చి పట్నంలో దొంగ పారం చేస్తారు ఈళ్ళంతా'' అన్నాడు అ డు.

ఆంధ్ర సరిహద్దు గ్రామాలనుండి బియ్యం అక్రమరవా ముమ్మరంగా జరుగుతుంటుందని నే ఇంతకుపూర్వం విని ఉండకపోలేదు. ని అది ఏలారీల మీదో, బళ్ళమీదో బస్తా లు, క్వింటాల్లు లెక్కనిజరుగుతుందని ంచేనేకాని ఇలా అయిదు, పదికిలోల లెక్క లో జరుగుతుందని అనుకోలేదు. ఆ ముసిల్ది అన్నట్లు ఈ కొద్దిపాటి బియ్యం అమ్ముకొని వీళ్లు ఆర్జించే లాభా లేముంట యి? దీని మూలముగా దేశ ఆర్థికవ్యవస్థ రాష్ట్ర ఆహార వ్యవస్థ పెద్దగా చెడిపో యేందు కేముంటుంది? రాత్రికి రాత్రే లారీలకి లారీలే బియ్యం ఇటు అటు చేరవేసి, చీకటి బజార్లో అమ్ముకొని లక్ష ల కోట్లు ఆర్జించే పెద్దరాబందుల్ని వదలిపె ఈ చిన్నపక్షుల వేటకి ప్రభుత్వం ఇం కాలాన్ని ఇంత యంత్రాంగాన్ని ఎందుక వ్యర్థపుచ్చుతుంటూంది - అనుకొన్నాన.

''ముసిల్దానా నీ నవరాలు ఏదే?'' అన్నారు ఎవరో.

''ఏమో నాకేటెరిక?'' అంది ముసిల్ది విరక్తిగా. అప్పటికే దా బియ్యం ఉద్యోగుల చేతిలోపడ్డాయి. నాటి దానిశ్రమకి ఫలితం లేకుండా పోయింది.

అంతలో రైలుపెట్టె ఆ కొననుండి ''సార్....సార్....ఇట చూడండి.'' అనే కేక వినిపించింది. ఆ 'సార్'గారే కాక అక్కడ ఉన్న అంద దృష్టి అటు మ ంది. తోవపొడుక్కీ తెల్లని పచ్చి పాలవంటి సన్నబియ్యం కాలిబాటలా ప చుకొని ఉన్నాయి. ఆ కాలిబాట అలా సా, సాగి లేవట్రీముందు అంతమైంది.

లేవట్రీ తలుపు దబదబ లాడించేడు ఒక పోలీసువాడు.

కొంతసేపటికి లోపలనుండి 'వొరది?' అనే ఆడకంఠం వినిపించింది.

''నీ రంకు మొగుణ్ణి నంజా - తలుపు తెరు'' అన్నాడు ఆ వ్యక్తి.

లేవట్రీ తలుపు తెరుచుకుంది.

అందులోంచి వచ్చింది అంతకు పూర్వం నేను చూసిన చూలింతరాలు.

ఆశ్చర్యంగా దానివైపు రెప్పవెయ్యకుండా చూస్తూ ఉండిపోయేను. అప్పుడు దాని కడుపు కడవంత పెద్దదిగా ముందుకు పొడుచుకువస్తూ లేదు. అరబెట్టిన అప్పడంలా నడ్డికి అంటుకుపోయింది. కాయకష్టం చేసుకు బ్రతికేవారికి కానుపు సులువుగా అవుతుందని విని వుండకపోలేదు. కాని ఇంత అద్భుతమా? నిండా పదినిముషాలైనా గడవకుండా.... మతిపోయిన వాడిలా వుండిపోయేను.

''లోపలేంటి సేత్తన్నవ్?'' దానివంక పరీక్షగా చూస్తూ ప్రశ్నించేడు వాడు.

''కక్కసులేటిసేత్తర్రా!'' అంది.

నడక మొదలుపెట్టిన రైలు విందా రెండు ఫర్లాంగులు నడవకముందే ఆగిపోయింది.

ఆ ఊళ్లో ఎవరో పెద్దవారింట పెళ్ళి జరుగుతోందిట. దానికి మగ పెళ్ళివారి పార్టీ రైలులో వచ్చేరు. ఇంకా పూర్తిగా సామానులు, మనుషులు దిగకుండానే రైలుకదలిపోతే గొలుసు లాగేరట.

దిగుతున్న పెళ్లివారిలో కన్పించేడు విశ్వం. విశ్వం నా చిన్ననాటి స్నేహితుడు. హైస్కూలు, కాలేజీ చదువుల్లో సహాధ్యాయి. నాలుగైదేళ్లుగా వాడిని కలుసుకోవడమే పడలేదు.

''ఓరినీ....ఎక్కడి కెళ్తున్నావురా?'' అంటూ చూడగానే పలకరించేడు.

చెప్పేను. ''నువ్విక్కడ దిగేవేం?'' అన్నాను.

''చూస్తున్నావుగా....పెళ్ళివారిమి. మా చిన్నతాత మనవడికి పెళ్ళి. నువ్వుకూడా దిగు. ఈ రాత్రికి పెళ్లయిపోతే రేపు ఇదరము కలసి వెళ్ళిపోదాం'' అన్నాడు వాడు చెయ్యి పట్టుకొని లాగుతూ. ఆ పెళ్ళివారెవరో నాకు తెలియదు. నాకు ఆహ్వానం వంటిదేం లేదు. క్షణకాలం తటపటాయించేను.

''దిగరా-అంటే....ఏం బెట్టురా? చాలా రోజు లయింది కలుసుకొని - కాస్తసేపు సరదాగా కబుర్లు చెప్పుకొంటూ కాలక్షేపం చేద్దాం.''

ఇంక మొండికేస్తే బాగుండదనుకొన్నాను. ''ఉండు....లోపల పెట్టి వుంది'' అన్నాను వాడిచెయ్యి విడిపించుకుంటూ.

''నువ్వు ముందు దిగవోయి: నీపెట్టె నీ వెనకాలే వస్తుంది'' అంటూ అక్కడే వున్న కూలివాడికి పురమాయించాడా పని.

నా పెట్టె ఎక్కడుందో - ఎటువంటిదో ఆ కూలివాడితో చెప్పి విశ్వంతోపాటు ముందుకు నడిచేను.

ఇద్దరం మాట్లాడుకొంటూ ప్లాటుఫారంమీదికి చేరేసరికి, ఎదురుగా ఎంతోమంది పెళ్ళివారు, పెట్టెలు పరుపుచుట్టలు పళ్లబుట్టలు-ఆ చిన్న రైల్వే ప్లాటుఫారం కాలుపెట్టే సందులేకుండా కిటకిటలాడుతోంది. అందులో పేరుగాంచిన పెద్దమనుషులు యెవరెవరో వివరించి చెప్తున్నాడు విశ్వం.

కాని వాడు వేలుపెట్టి చూపుతున్న వైపు నా దృష్టిలేదు. రైలుపట్టాలకి నడుమ మలమూత్రాల మధ్య కుప్పగా పడివున్న తెల్లని సన్న బియ్యంపోగుపై విల్చిపోయింది నా చూపు.

తను చెప్తున్న విషయాలు నేను వినడం లేదన్న సంగతి విశ్వం గుర్తించి ఉంటాడు. నేను చూస్తున్నవైపు తనూ దృష్టి మళ్ళించేడు. వారు అలా చూడ్డం గమనించి ''బియ్యం....బియ్యం''అన్నాను ఏమంటున్నానో గుర్తించకుండానే.

''ఇక్కడ వాళ్ళకి ఇది సర్వసాధారణ దృశ్యమేరా? నువ్వు తెల్లబోతున్నావుకాని. చాలాసార్లు దొంగతిండి అరిగిపోతుంది. ఒక్కొక్కసారి అది అరక్క-ఇలా జరుగుతుంటుంది!'' అదేం పెద్దవిషయం కాదన్నట్లు తేలిగ్గా నవ్వేసి భుజంమీద చెయ్యి వేస్తూ ముందుకు నడిపించుకుపోయేడు విశ్వం.

★★★